# Extension of the Agreement on Statement of Guiding Principles on Triangular Cooperation for Global Development between India and the US

July 30, 2021

# భారత్ మరియు యూఎస్ మధ్య ప్రపంచ అభివృద్ధి కోసం త్రైపాక్షిక సహకారానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాల ప్రకటనపై ఒప్పందం పొడిగింపు

**జూలై 30, 2021**

ప్రపంచ అభివృద్ధి కోసం త్రైపాక్షిక సహకారానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాల ప్రకటన (ఎస్‌జీపీ)కు రెండో సవరణపై భారత్ మరియు యునైటెడ్ స్టేట్స్ (యూఎస్) నేడు సంతకాలు చేశాయి. ఈ సవరణపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అభివృద్ధి భాగస్వామ్య నిర్వహణ విభాగం-II జాయింట్ సెక్రటరీ Ms. అభిలాష జోషి, భారత్‌లోని యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి ఏజెన్సీ (యూఎస్ఏఐడీ) తాత్కాలిక మిషన్ డైరెక్టర్ Ms. కరేన్ క్లిమోప్‌స్కీ సంతకాలు చేశారు.

2014 నవంబర్‌లో కుదిరిన ఎస్‌జీపీ ఒప్పందం, ప్రపంచ స్థిరత్వం మరియు సుసంపన్నతకు భారత్-యూఎస్ భాగస్వామ్యం అందించిన సహకారాన్ని నొక్కిచెబుతోంది. భాగస్వామ్య దేశాలు, ముఖ్యంగా ఆసియా మరియు ఆఫ్రికాల్లో అభివృద్ధి ఆకాంక్షలను సాకారం చేయడానికి ఇరు దేశాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం కోసం ఇది ఒక కార్యాచరణను అందిస్తోంది.

ఎస్‌జీపీ ఒప్పందానికి నేడు జరిగిన రెండో సవరణ అనేది, ఎస్‌జీపీ ఒప్పందం చెల్లుబాటును 2026 వరకు పొడిగించేలా చేస్తుంది. ఈ కార్యాచరణ కింద భారత్ మరియు యునైటెడ్ స్టేట్స్ ఉమ్మడిగా సామర్థ్య నిర్మాణ కార్యకలాపాలను చేట్టే అవకాశాలను పెంపొందింపజేస్తుంది అలాగే ఎస్‌జీపీ కింద చేపట్టిన కార్యకలాపాలకు సంబంధించి ఉమ్మడి ద్వైవార్షిక పర్యవేక్షణ మరియు సమీక్ష కోసం సంప్రదింపుల యంత్రాంగాన్ని కూడా అందిస్తుంది.

ఈ ఒప్పందం కింద, భారత్ మరియు యూఎస్ తమ భాగస్వామ్య దేశాల్లోని బహుళ రంగాల్లో, ప్రధానంగా వ్యవసాయం, ప్రాంతీయ కనెక్టివిటీ, వాణిజ్యం మరియు పెట్టుబడులు, పోషణ, ఆరోగ్యం, స్వచ్ఛ మరియు

పునరుత్పాదక ఇంధనం, మహిళా సాధికారత, విపత్తు సంసిద్ధత, నీరు, పారిశుధ్యం, విద్య మరియు సంస్థల నిర్మాణంపై దృష్టి కేంద్రీకరిస్తూ, సామర్థ్య నిర్మాణ సహాయం అందించడాన్ని కొనసాగిస్తాయి.

డిమాండ్ ఆధారిత అభివృద్ధి భాగస్వామ్యాన్ని అందించడానికి ఇరు దేశాలు కలిసికట్టుగా పనిచేసేందుకు అలాగే తమ ఉమ్మడి సామర్థ్యాలను ఉపయోగించుకోవడానికి సంబంధించి ఉమ్మడి నిబద్ధతను నెరవేర్చడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుంది. ఈ త్రైపాక్షిక సహకారం అనేది ప్రపంచవ్యాప్తంగా దేశాలతో భారత్ యొక్క ఇతర ప్రస్తుత మరియు భవిష్యత్తు అభివృద్ధి భాగస్వామ్యాలు, సామర్థ్య నిర్మాణం మరియు సాంకేతిక సహాయాలను పూర్తి చేయడానికి తోడ్పడుతుంది.

న్యూఢిల్లీ
జులై 30, 2021

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.